తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శుక్రవారం, ఫిబ్రవరి 28, 2025 | సంపుటి-1 సంచిక-78 పేజీలు - 10

The Largest Readers Local Digital Daily



- సిక్ లీవు కోసం డిపో చుట్టూ ప్రదక్షిణలు
- అయినా కనికరించని అధికారులు
- నర్సాపూర్ ఆర్టీసీ డిపోలో అధికారుల తీరు
- విధులు ముగించి ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం
- తార్నాక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆర్టీసీ డ్రైవర్
- నాలుగు రోజులుగా డిపో చుట్టూ కుటుంబీకుల చక్కర్లు

6

## సజ్జనార్ సారూ..

# ఇదేం న్యాయం?

ప్రమాదానికి గురైన ఆర్టీసీ డ్రైవర్‌పై నిర్లక్ష్యం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని... ఈ సంస్థలో పనిచేసే ప్రతీ ఉద్యోగి రక్షణ, బాధ్యత మాకు ఎంతో ముఖ్యమని ఆ శాఖ మంత్రితో పాటు.. ఉన్నతాధికారులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు తప్పా...ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు..విధులు నిర్వహించుకొని ఇంటికి వెళ్తున్న ఆర్టీసీ డ్రైవర్ రోడ్డు ప్రమాదానికి గురైతే డిపో అధికారులు కనీస బాధ్యతను మరిచారు.. గాయాలతో చికిత్స కోసం ఆర్టీసీ తార్నాక దవాఖానలో చేరి సిక్ లీవు కోసం దరఖాస్తు పెట్టుకుంటే లేఖ పంపడానికి కుటుంబాన్ని డిపో చుట్టూ తిప్పించుకుంటున్న వైనం వెలుగులోకి వచ్చింది... గత నాలుగు రోజులుగా బాధితుని కుటుంబం డిపో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.. ఆర్టీసీ సంస్థ మనుగడ కోసం అహర్నిశలు పాటుపడే సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ సారు..తమ గోడు పట్టించుకోవాలని కోరుతున్నారు..

- నర్సాపూర్, (సిరిన్యూస్)

ఎమ్మెల్సీ ఎన్నికల్లో...

# ఓటు వేయని మెదక్ కలెక్టర్!



## హవేలీ ఘణపూర్‌లో కలెక్టర్‌కు ఓటు హక్కు

- రెండు పర్యాయాలు ఎదురుచూసిన అధికారులు



| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 348 | Rahul Raj Ps Pamula | Sai Prasad Rao Pamula | 1-12-26/A Aurangabad District Collector Camp Office | Degree | Collector And District Magistrate | 38 | Male | Telangana NVT8004640 PS.No. - 211 Sl.No. - 1,177 | |

ఓటు సమాజాన్ని మార్చివేస్తుంది...ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి... మనం వేసే ఓటు సమాజానికి మంచి నాయకున్ని అందించడమే కాకుండా ప్రజాస్వామ్య విలువలను కాపాడగలిగే వారమవుతామని అధికారులు.. నేతలు.. మేధావులు ఇచ్చే నినాదాలు.. ఓటు విలువ తెలిసేలా... ఓటు వేసేలా ప్రభుత్వం, అధికారులు లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతుంటారు. కానీ నినాదాలు ఇచ్చే వ్యక్తులే ఓటు హక్కు వినియోగించుకోకుంటే సభ్యసమాజానికి ఏమి సమాధానం చెబుతారో అర్థంగాని ప్రశ్న.. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే.. - (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల, టీచర్ల నియోజక వర్గానికి గురువారం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన మెదక్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్‌రాజ్ తన ఓటు హక్కును వినియోగించుకోలేదు. ఉదయం 8 గంటలకు ఓటింగ్ ప్రారంభమైనప్పటి నుండి జిల్లాలోని ఆయా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తన ఓటు హక్కును మాత్రం వినియోగించుకోలేదు. హవేలీ ఘణపూర్ మండలంలో కలెక్టర్‌కు ఓటు హక్కును కల్పించారు. కలెక్టర్ ఓటు వేస్తారని మండల తహసీల్దార్ సింధు రేణుక రెండు పర్యాయాలు పోలింగ్ కేంద్రానికి వచ్చారు. అయితే కలెక్టర్ ఓటు హక్కు వినియోగించు కోవడానికి రాకపోవడంతో అధికారులు నిమ్మకుండిపోయారు. కాగా గత రెండు రోజులుగా ఏడుపాయల జాతర ఉత్సవాలను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ బిజీగా ఉండడంతో ఓటు వేయలేక పోవచ్చని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్ తన ఓటు హక్కు వినియోగించుకోవడానికి సమయం సరిపోలేదా అని మేధావివర్గం ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో కలెక్టర్‌ను వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

# ఎమ్మెల్సీ టికెట్ నాకొద్దు

- కావాలని అడగలేదు.. అడగబోను
- టీ కాంగ్రెస్‌లో జగ్గారెడ్డి బిగ్ ట్విస్ట్..
- కుసుమ కుమార్, కుమార్ రావుకి అవకాశం ఇస్తే బాగుంటుంది

5






# వనమంతా.. జనజాతర..

- వనదుర్గభవాని నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల
- రెండవరోజు భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- అమ్మవారికి బోనాల సమర్పణ, బండ్ల ఊరేగింపు
- ఎటుచూసిన గుడారాలు, లక్షల్లో భక్తజనులు

2

# ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

- మెదక్ జిల్లాలో టీచర్ల ఓటింగ్ 95.03 శాతం, గ్రాడ్యుయేట్ 75.26 శాతం
- సంగారెడ్డి జిల్లాలో టీచర్ల ఓటింగ్ 92.57 శాతం, గ్రాడ్యుయేట్ 73.19 శాతం
- సిద్దిపేటలో టీచర్ల ఓటింగ్ శాతం 94.83, గ్రాడ్యుయేట్ 72.83 శాతం
- పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్లు

ఉమ్మడి జిల్లాలో పోటెత్తిన ఓటర్లు



4

- మిషన్ భగీరథ తాగునీరు సరఫరా లేక ఇబ్బందులు
- పదవులు ఉంటేనే భక్తులకు సేవ చేస్తారా ?

# జాతరలో అంధకారం!

విద్యుత్ దీపాలు లేక చీకట్లోనే భక్తుల నివాసాలు



3



- వనదుర్గభవాని నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల
- రెండవరోజు భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- అమ్మవారికి బోనాల సమర్పణ, బండ్ల ఊరేగింపు
- ఎటుచూసిన గుడారాలు, లక్షల్లో భక్తజనులు

# వనమంతా.. జనజాతర..



**పాపన్నపేట, ఫిబ్రవరి 27 సిరి న్యూస్** ఏడుపాయల శ్రీ వన దుర్గ భవాని మాత అమ్మవారికి భక్తజనం నీరాజనం పలికారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన ప్రసిద్ధి చెందిన ఏడుపాయల శ్రీవనదుర్గాభవాని అమ్మవారి జాతర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన గురువారం అత్యంత వైభవంగా ఘనంగా కన్నుల పండుగగా జాతర ఉత్సవాలు కొనసాగాయి. జాతరకు జిల్లాల నుండే కాకుండా ఇతర జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతాల నుండి బారీ ఎత్తున భక్తులు తరలి వచ్చారు. జాతర ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఆలయ అర్చకులు వేకువ జామునే ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల పూలు, వండ్లతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మంజీరా నదిలో పున్యస్నానాలు ఆచరించి అమ్మవారికి వివిధ రూపాల్లో మొక్కులను చెల్లించు కున్నారు. ఆలయం ముందు గల సంతానం గుండంలో సంతానం కలుగాలని పలువురు దంపతులు గుండంలో పుణ్యస్నానాలు ఆచరించి అమువారిని దర్శించుకుని ఓడిబియ్యం, తదితర మొక్కులను చెలించు కున్నారు. అదే విదంగా భక్తులు నేతిమీద బోనం పెట్టుకొని శివ సత్తులు పునకాలు, పోతరాజుల నృత్యాలు డప్పుచప్పుడ్ల మేలాలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. అంతేకాకుండా వనదుర్గా భవాని అమ్మవారికి భక్తులు కుంకుమార్చన, విశేష పూజలు, ఆలయ పూజారులు, వేద వండితులు గోషలతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్త పారవశ్యంతో కిటకిట లాడాయి.

## బండ్ల ఊరేగింపు..

ఏడుపాయల జాతర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన గురువారం అత్యంత వైభవంగా శకటబ్రహ్మోత్సవము, ఎడ్ల బండ్ల ఊరేగింపులు ప్రధాన ఆకర్షనగా నిలిచింది. ఈ కార్యక్రమానికి లక్షలాది మంది భక్తులు తిలకించడానికి రావడంతో ఏడుపాయల భక్త జనంతో కిక్కిరి సింది. బండ్ల ఊరేగింపులోయువకుల కేరింతలు శివసత్తుల పునకాలు, పోతరాజుల నృత్యాలు జాతరలో విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ జాతరలో అతిప్రధానమైన బండ్ల ఊరేగింపు కార్య క్రమంలో బండ్లకు అందమైన రంగు రంగుల చీరలు, వేవకోమ్మలతో అలంకరించిన బండ్లకు రంగు రంగుల మెరుపు కాగితాలు, దేవతా పటాలు ఆకర్షనీయంగా కనిపించాయి. ఎడ్ల బండ్ల ఊరేగింపులో లక్షలాది మంది భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దుర్గామాతకు జై జై అంటూ దద్దరిల్లేలా భక్తులు నినాదాలు' చేశారు. ఏడుపాయల జాతరలో రెండవ రోజైన గురువారం నాడు బండ్లు తిరుగే కార్యక్రమం ప్రధాన ఆకర్షన నిలిచింది. బండ్ల ముందు శివసత్తుల వునాకాలతో శిగాలు ఊగుతుండగా శకట బ్రహ్మోత్సవం ప్రారంభమైంది. ఆనావాయితి ప్రకారం మొదటి బండి పాపన్నపేట సంస్థానదీశుల తరువున ముందుగా వారి బండి తిరుగగా వెనుక నాగుసానిపల్లి బొట్టు బండితోపాటు గ్రామం బండ్లతో పాటు వలు గ్రామాలకు చెందిన బండ్లు వరుస క్రమంలో తిరిగాయి. ఈ బండ్ల ఊరేగింపు చూడ డానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మొదట పాపన్నపేట సంస్థానదీశుల బండికి ఆలయ ఈవో ఎ.చంద్రశేఖర్, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు కొబ్బరికాయాలు కొట్టి అధి కారికంగా ఘన స్వాగతం పలికి బండ్లు తిరిగే కార్యక్రమాన్ని ప్రారంభించారు. బండ్ల ముందు బైండ్లవారి డప్పుమోతలతో యువకులు నృత్యాలు చేస్తూ దుర్గామాతను స్మరిస్తు చిందులేస్తున్న దృశ్యాన్ని ఏడుపాయలకు వచ్చిన లక్షలాది మంది భకులు భవనాలు, కొండలు ఎక్కి ఎడబండ్ల ఊరే గింపును చూసి పరవశించిపోయారు.





## ప్రత్యేక ఏర్పాట్లు..

పోలీసు శాఖ' ఆధ్వర్యంలో ట్రాపిక్ ఇబ్బందులు కలుగ కుండా ప్రత్యేక పార్కింగ్ నదుపాయంతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పార్కింగ్ స్థలాలలో వాహనా లను నిలిచే విధంగా చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా ఆలయానికి వచ్చే భక్తుల కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉచిత బస్సులను ఏర్పాటు చేసి భక్తులను సుర క్షితంగా జాతరకు చేర్చారు. ఉత్సవాల్లో భాగంగా శివస త్తులు బండ్ల ముందు నృత్యాలు చేస్తు మహిళలు అమ్మవా రికి బోనాలు తీసే కార్యక్రమం అందరిని ఆకట్టుకున్నాయి. ఏడుపాయల్లో భక్తులు ఎటుచూసిన కిలోమీటర్ల దూరం వరకు తమ తమ గుడారాలను ఏర్పర్చుకొని అందంగా కన బడుతున్నాయి ఎప్పుడు నిర్మానుష్యంగా ఉండే ఏడుపా యల ప్రాంతంలో జాతర సందర్భంగా గురువారం నాడు జనారణ్యంగా మారిపోయింది. బండ్ల ఊరేగింపులో సమ న్వయంతో జాతర ప్రాంగణంలో జనంతో కిటకిటలాడింది. ఏడుపాయల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ .చంద్రశేఖర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగిన సౌకర్యాలు కల్పించారు. అంతేకాకుండా వివిధ శాఖల అధి కారులు భక్తులకు సౌకర్యార్థం పై చర్యలు తీసుకున్నారు.







# జాతరలో అంధకారం!

- విద్యుత్ దీపాలు లేక చీకట్లోనే భక్తుల నివాసాలు
- మిషన్ భగీరథ తాగునీరు సరఫరా లేక ఇబ్బందులు
- పదవులు ఉంటేనే భక్తులకు సేవ చేస్తారా ?

**పాపన్నపేట, ఫిబ్రవరి 27(సిరిన్యూస్)::** పాపన్నపేట మండలం ఏడుపాయల శ్రీ వనదుర్గ భవాని మాత అమ్మవారి ఆలయంలో మహా శివరాత్రి జాతర ఉత్సవాలు ప్రభుత్వం తరుపున మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ జాతర ఉత్సవాలకు లక్షల మంది భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. అయితే చెల్మకుంట ప్రదేశంలో విద్యుత్ దీపాలు లేక భక్తులు చీకట్లోనే నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అటవీ ప్రాంతం కావడంతో భక్తులు భయంభయంగా గడుపుతున్నారు. చేల్మకుంట ప్రాంతంలో మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కాక పోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఏడుపాయల ఆలయం వద్ద భక్తులకు సేవలు అందించడంలో విఫలమయ్యారని, పదవులు ఉంటేనే భక్తులకు సేవలందిస్తారా అని భక్తులు ఆరోపిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత ఏడాది ఆలయ చైర్మన్ బాలగౌడ్ జాతర ఉత్సవాలను విజయవంతం చేశారు. అలాగే మహాశివరాత్రి ఉత్సవాలకు గత సంవత్సరంకు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు అందుబాటులో ఉండేవారు. అప్పటి స్థానిక ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు ఏడుపాయల హరిత హోటల్‌లో మూడు రోజుల పాటు ఉండి భక్తుల సమస్యలు తెలుసుకుని కలెక్టర్ ఆధ్వర్యంలో పరిష్కరించారని భక్తులు చెబుతున్నారు. కానీ ఈయేడు జరుగుతున్న జాతరకు స్థానిక నాయకులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ ఏడుపాయల వైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. జాతర ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన బండ్ల ఊరేగింపు ఆలస్యంతో అధికారుల పనితనం ఎలా ఉందో అర్థమవుతుందని విమర్శలు చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

- చిన్నశంకరంపేట జడ్పీ హైస్కూల్‌లో ఓటును వేసిన ఎమ్మెల్యే రోహిత్
- గ్లోబల్ ప్రచారాలు, డబ్బులకు మేధావులు లొంగరు
- ప్రజా క్షేత్రంలో ధర్మమే నిలుస్తుంది
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 28(సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన సంవత్సర కాలంలోనే అభివృద్ధిని చూసిన మేధావులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టబోనున్నారని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ జోస్యం చెప్పారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తన ఓటు హక్కును చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్ లో ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజేపి గ్లోబల్ ప్రచారంతో పాటు డబ్బులు పంచినప్పటికి మేధావులు ఎవరు కూడా లొంగలేరని ఆయన అన్నారు. అభివృద్ధిని చూసిన ప్రజలు ప్రజాక్షేత్రంలో అభివృద్ధికే పట్టం కట్టనున్నరని ఆయన అన్నారు. అనంతరం మెదక్ పట్టణంలోని జూనియర్ కళాశాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించి అక్కడ ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం హావేళిఘణపురం మండలం, పాపన్నపేట మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించి అక్కడ ఉన్న నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెదక్, పాపన్నపేట, చిన్నశంకరంపేట, హావేళిఘణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి, సాన సత్యనారాయణ, ఆవుల రాజిరెడ్డి, పరుశురాం, లక్కరు శ్రీనివాస్, నాగిరెడ్డి, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, సూపి లతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, బొజ్జ పవన్, జీవన్ రావు, శ్రీనివాస్ చౌదరి, శంకర్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ లు చంద్రకళ, దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, గోదల జ్యోతి క్రిష్ణ, స్వరూప, ప్రవీణ్ గౌడ్, శ్రీధర్, లక్ష్మినారాయణ గౌడ్, చంద్రబోస్, పోచేందర్, మున్నా, నాగరాజు, దయాసాగర్, డిజె రితీష్, సాదిక్, మైసన్, ఆదిల్ పాల్గోన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు

- సిద్దిపేట సీపీ అనురాధ

సిద్దిపేట, సిరి న్యూస్ : సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు.. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిద్దిపేట సీపీ అనురాధ అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్దిపేట గర్ల్స్ హై స్కూల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ బందోబస్తు గురించి అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్లో వారీగా సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, ఏసీపీలు మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 419 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిద్దిపేట ఏసీపీ మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం



- ఉమ్మడి జిల్లాలో పోటెత్తిన ఓటర్లు
- మెదక్ జిల్లాలో టీచర్ల ఓటింగ్ 95.03 శాతం, గ్రాడ్యుయేట్ 75.26 శాతం
- సంగారెడ్డి జిల్లాలో టీచర్ల ఓటింగ్ 92.57 శాతం, గ్రాడ్యుయేట్ 73.19 శాతం
- సిద్దిపేటలో టీచర్ల ఓటింగ్ శాతం 94.83, గ్రాడ్యుయేట్ 72.83 శాతం
- పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్లు
- ఓటింగ్ శాతంతో గెలుపుపై చర్చ

ఉమ్మడి మెదక్-కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మందకొండిగా సాగినప్పటికీ సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని క్యూలో ఉన్నవారికి అధికారులు ఓటేసేందుకు అనుమతిచ్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెదక్లో టీచర్ల, పట్టభద్రుల స్థానానికి అత్యధికంగా ఓటింగ్ శాతం నమోదైంది. మెదక్ జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఓటర్లు 12472 ఉండగా, టీచర్ ఓటర్లు 1347 ఉన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా టీచర్ ఎమ్మెల్సీలకు సంబందించి 95.03 శాతం ఓటింగ్ నమోదు కాగా, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకు 75.26 శాతం పోలింగ్ నమోదైంది. సంగారెడ్డి జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓట్లు-25652 ఉండగా 73.19 శాతం నమోదు కాగా టీచర్ల ఓట్లు 2690 గాను 92.57 శాతం నమోదైంది.. సిద్దిపేట జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 32,589 కాగా 72.83 శాతం, టీచర్ ఓటర్లు 3213 మంది కాగా 94.83 శాతం నమోదైంది. కట్టుదిట్టమైన భద్రత మధ్య ఎన్నికలు నిర్వహించారు. పోలింగ్ ముగిసిన అనంతరం జిల్లాలోని పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులను కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలోని రిసెప్షన్ సెంటర్కు తరలించారు.

మెదక్/సంగారెడ్డి/సిద్దిపేట, ఫిబ్రవరి 27(సిరిన్యూస్)

## మెదక్ జిల్లా ప్రథమం...

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ, పట్టభద్రులు గురువారం ఓటు హక్కను వినియోగించుకున్నారు. ఉమ్మడి జిల్లాలోనే మెదక్ జిల్లాలో టీచర్లు, పట్టభద్రుల ఓటింగ్లో ఎక్కువ శాతం నమోదు చేసి ప్రథమ స్థానంలో నిలిచారు. 43 పోలింగ్ కేంద్రాల్లో టీచర్లు, గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు సంబందించి 95.03 శాతం ఓటింగ్ నమోదు కాగా, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకు 75.26 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్రాజ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని, ఎన్నికల నిర్వహణ, భద్రత ఏర్పాట్లు పరిశీలించారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న ఆర్డీవో రమాదేవి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

మెదక్ టౌన్, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో గురువారం మెదక్ ఆర్డీవో రమాదేవి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పట్టభద్రులు ఉపాధ్యాయులు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్రెడ్డి హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.









## సంగారెడ్డి జిల్లాలో...

సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని కలెక్టర్ వల్లూరు క్రాంతి వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 40 పోలింగ్ కేంద్రాలు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం 28 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల స్థానానికి 25652 ఓటర్లు ఉండగా 18774 ఓట్లు పోలవగా 74.19 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఉపాధ్యాయ నియోజకవర్గంకు మొత్తం 2690 ఓటర్లు ఉండగా 2490 ఓట్లు పోలవగా 92.57 పోలింగ్ శాతం నమోదైనట్లు తెలిపారు.

## సిద్ది పేట జిల్లాలో...

సిద్దిపేట జిల్లాలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈసారి రికార్డు స్థాయిలో జిల్లాలో పోలింగ్ జరిగింది. జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 32,589 ఉండగా 23,736 మంది ఓటర్లు ఓటింగ్ లో పాల్గొనగా 72.83 శాతం పోలింగ్ జరగడం విశేషం. ఇక టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 3213 మంది ఉండగా 3046 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా 94.83 శాతం పోలింగ్ జరిగింది. గతంతో పోల్చితే ఇది ఎక్కువే. కాగా పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ మను చౌదరి , ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ జ్యోతి బుద్ధ ప్రసాద్ లు సిద్దిపేట జిల్లా కేంద్రంలో, చిన్నకోడూరులోని వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.









# ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షునిగా ఓం ప్రకాష్



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 27 (సిరి న్యూస్):** ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ నవోదయ సిద్దు నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన డి.ఓం ప్రకాష్‌ని సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా నియమించడం జరిగింది. ఓంప్రకాశ్ నాగల్ గిద్ద మండలం ఉట్ పల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, బ్లడ్ డోనర్స్ సభ్యులు, విద్యావేత్త. అతనుచేసే సేవ చేసే కార్యక్రమాలను గ్రహించి ఇండియన్ నేషనల్ హ్యూమన్ రేట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఎమ్మెల్సీ టికెట్ నాకొద్దు

- కావాలని అడగలేదు.. అడగబోను
- టీ కాంగ్రెస్ లో జగ్గారెడ్డి బిగ్ ట్విస్ట్..
- కుసుమ కుమార్, కుమార్ రావుకి అవకాశం ఇస్తే బాగుంటుంది

**సంగారెడ్డి, ఫిబ్రవరి 27 సిరి న్యూస్ :** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ పార్టీల దృష్టి అంతా ఈ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థుల చుట్టే తిరుగుతోంది. ఈ క్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాకు ఎమ్మెల్సీ పదవి ముఖ్యం కాదని అన్నారు. ఎమ్మెల్యేగా సంగారెడ్డి ప్రజలు నన్ను గెలిపించినా...ఓడించినా లాభమే చేస్తున్నారన్నారు. గురువారం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ నాకు ఇచ్చే ప్రాధాన్యతతో తృప్తిగా ఉన్నానని, ఎమ్మెల్సీ కావాలని అడగలేదు..అడగబోను అన్నారు. తనకు బదులుగా కమ్మ సామాజిక వర్గానికి 30 ఏళ్లుగా ఎలాంటి పదవి లేకుండా అండగా నిలబడిన కుసుమ కుమార్, ముప్పై ఏళ్లుగా గాంధీ భవన్‌కు సేవలు చేస్తున్న కుమార్ రావుకి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే బాగుంటుందని జగ్గారెడ్డి అభిప్రాయపడ్డారు.సంగారెడ్డిలో నా ఓటమి నా భార్య నిర్మలకు చైర్మన్ అయ్యే వెసులుబాటు వచ్చింది. కమ్మ సామాజిక వర్గానికి చెందిన జెట్టి కుసుమ కుమార్ 30 ఏళ్లుగా ఎలాంటి పదవి లేకుండా ఉన్నాడని ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ దృష్టికి తీసుకువెళ్లానని, మరోసారి అధిష్టానం దృష్టికి తీసుకెళ్తున్నారు. కమ్మ సామాజిక వర్గం సెటిలర్స్ కు అవకాశం ఇస్తే జీహెచ్ఎంసీ ఎన్నికలు, సాధారణ ఎన్నికల్లో కలిసి రావొచ్చన్నారు. ఉత్తమ్ పీసీసీ చీఫ్



గా ఉన్నప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారు. ఉత్తమ్ నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చేసిన రేవంత్ సీఎం అయ్యారు.. పొన్నం మంత్రి అయ్యాడు.. ఈ సారి ఎమ్మెల్సీగా జెట్టికి ఇవ్వాలని జగ్గారెడ్డి సూచించడం ఆసక్తిగా మారింది. హైదరాబాద్ లో యాక్టివ్ పాలిటిక్స్ ఉండాలంటే జెట్టి కుసుమ కుమార్ కు అవకాశం ఇవ్వాలన్నారు. కులం ప్రాతిపదికన కాకుండా.. పార్టీకి సేవలు అందించిన వ్యక్తులకు ఎమ్మెల్సీగా అవకాశం ఉండాలన్నారు.



# దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 27 (సిరి న్యూస్):** పట్పల్లి మండల కేంద్రంలో శ్రీ వెంకట్ ఖ్వాజా షరీఫ్ దర్గాలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గంధాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పట్పల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, వెంకట్రావు, కాజా ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల శ్రీ భవానీ శంకర కళ్యాణోత్సవం

■ అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 27 సిరి న్యూస్ :** పండితుల మంత్రోచ్ఛరణములతో భాజా భజంత్రీల మధ్య శ్రీ భవాని శంకర కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గుమ్మడిదలలోని శ్రీ భవాని శంకర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని బుధవారం రాత్రి కళ్యాణోత్సవము కన్నుల పండుగ జరిగింది. ఆలయంలో నుండి అర్చకులు భవానీ శంకరమ్మ వాళ్లను ఊరేగింపుగా తీసుకువచ్చి కళ్యాణ మండపంపై ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పెళ్లి పెద్దలుగా స్థానిక పూజారి రాము పంతులు వ్యవహరించాడు. ప్రశాంత వాతావరణంలో మంగళ వాయిద్యాల మధ్య భవాని అమ్మవారి మెడలో శంకరాభగవానుడు మాంగళ్యధారణ కార్యక్రమాన్ని అర్ధరాత్రి వరకు జరిపించడంతో భక్తులు కనువిందు చేశారు. ప్రతి ఒక్కరు ఈ కళ్యాణంను వీక్షించి జాగర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నం శెట్టి ఉదయ్ కుమార్, మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, ఉప సర్పంచ్ మొగులయ్య, కాలకంటి రవీందర్ రెడ్డి, బండాల భాస్కర్, గోవర్ధన్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. చిన్నారి విద్యార్థులు పండుగ వాతావరణంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం వలన వారి వేషధారణతో అందరిని ఆకట్టుకున్నారు.



# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 27 (సిరి న్యూస్):** సిర్గాపూర్ మండలం చీమల్ పాడ్ గ్రామానికి చెందిన బాపుగే నీలమ్మ కు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.14,500 చెక్కును లబ్దిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి. వారితో పాటు కుమార్తె టీఆర్ఎస్వీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రేయరెడ్డి, ఖేడ్ మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, బిఆర్ఎస్ మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం






**శివంపేట్ ఫిబ్రవరి 27 (సిరి న్యూస్ )**
శివంపేట మండల కేంద్రంలో ఉమామహేశ్వరి దేవాలయ నిర్మాణ కర్తలు పబ్బ సరూప రాణి, రమేష్ గుప్తా , పబ్బ స్వాతిమహేష్ గుప్తా, పట్లల్ల రాజు రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో కొలువైనటువంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో ఘనంగా జరిగాయి. అందులో భాగంగా గురువారం ఉదయం సకృత్ రుద్రాభిషేకము . అన్నాభిషేకం, అన్నపూజ, కాలభైరవ అలంకరణ, పూర్ణాహుతి, శ్రీ పార్వతీ సమేత ఉమామహేశ్వర స్వామి కళ్యాణం, మహా పూజ, మంగళ హారతి, మంత్రపుష్పం, మహదాశీర్వచనం, అన్నదానం కార్యక్రమాలు జరిగినవి.

కార్యక్రమంలో గ్రామ రాజ పురోహితులు శాస్త్రుల వామన శర్మ, నటరాజ శర్మ ,రాధాకృష్ణ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ ,తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడినాయి. ముఖ్య అతిథులుగా నర్సాపూర్ నియోజకవర్గం శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ,తాజా మాజీ సర్పంచ్ పాత్రెలా శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్ పాల్గొన్నారు.

## సజ్జనార్ సారూ...

# ఇదేం న్యాయం?





ప్రమాదానికి గురైన ఆర్టీసీ డ్రైవర్‌పై నిర్లక్ష్యం

- సిక్ లీవు కోసం డిపో చుట్టూ ప్రదక్షిణలు
- అయినా కనికరించని అధికారులు
- నర్సాపూర్ ఆర్టీసీ డిపోలో అధికారుల తీరు
- విధులు ముగించి ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం
- తార్నాక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆర్టీసీ డ్రైవర్
- నాలుగు రోజులుగా డిపో చుట్టూ కుటుంబీకుల చక్కర్లు

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని... ఈ సంస్థలో పనిచేసే ప్రతీ ఉద్యోగి రక్షణ, బాధ్యత మాకు ఎంతో ముఖ్యమని ఆ శాఖ మంత్రితో పాటు..ఉన్నతాధికారులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు తప్పా...ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు..విధులు నిర్వహించుకొని ఇంటికి వెళ్తున్న ఆర్టీసీ డ్రైవర్ రోడ్డు ప్రమాదానికి గురైతే డిపో అధికారులు కనీస బాధ్యతను మరిచారు.. గాయాలతో చికిత్స కోసం ఆర్టీసీ తార్నాక దవాఖానలో చేరి సిక్ లీవు కోసం దరఖాస్తు పెట్టుకుంటే లేఖ పంపడానికి కుటుంబాన్ని డిపో చుట్టూ తిప్పించుకుంటున్న వైనం వెలుగులోకి వచ్చింది...గత నాలుగు రోజులుగా బాధితుని కుటుంబం డిపో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.. ఆర్టీసీ సంస్థ మనుగడ కోసం అహర్నిశలు పాటుపడే సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ సారు..తమ గోడు పట్టించుకోవాలని కోరుతున్నారు..

**నర్సాపూర్, ఫిబ్రవరి 27 (సిరిన్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ ఆర్టీసీ బస్ డిపోలో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ డ్రైవర్ ఎం.దయా నంద గౌడ్ ఈనెల 22న రోజువారీగా డ్యూటీ ముగించుకుని బైక్ పై ఇంటికి వెళ్తుండగా.. మార్గమధ్యంలో ఎదురుగా వేగంగా వస్తున్న బైకును తప్పించబోయి అదుపు తప్పి కింద పడిపోయాడు. కాళ్లు, చేతులకు, నడుముకు బలంగా గాయాలు తగలడంతో గాయాలపాలయ్యాడు. ఆదివారం సెలవు కావడంతో ఈనెల 24న ఆర్టీసీ తార్నాక హాస్పిటల్ కి వెళ్లి అడ్మిట్ అయ్యాడు. అయితే సిక్ లీవు కావాలంటే నర్సాపూర్ డిపోకు వెళ్ళి డిపో మేనేజర్ లెటర్ తీసుకొని రండి.. అప్పుడు మీకు సిక్ లీవు ఇస్తామని తార్నాక హాస్పిటల్ డాక్టర్ తెలిపారని బాధితులు తెలిపారు. డ్రైవర్ దయానందగౌడ్ భార్య నర్సాపూర్ డిపోకు వెళ్ళి జరిగిన విషయం అక్కడ ఇన్చార్జిగా వున్న నర్శప్ప, ఏ.ఎల్ నారాయణలకు విన్నవించగా మాకు ఆ అధికారం లేదని, తాము ఇవ్వలేమని పంపించి వేశారు. మరుసటిరోజు డ్రైవరు కుమారుడు మెదక్ డిపో కార్యాలయంకు వెళ్లి జరిగిన విషయం చెప్పగా, నర్సాపూర్ డిపోలో ఫార్వర్డ్ చేయించుకొని రావాలని, అప్పుడు మేము లెటర్ ఇస్తామని పంపించి వేశారని చెప్పారు. ఒకరి పైన ఒకరు ఇలా చెప్పి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని డ్రైవర్ భార్య ఆవేదన వ్యక్తం చేస్తుంది. గత నాలుగు రోజులుగా మెదక్, నర్సాపూర్ డిపోల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు.

### సజ్జనార్ సారూ.. ఆదుకోండి..

విధులు ముగించుకొని రోడ్డు ప్రమాదానికి గురైన తన భర్త ప్రాణాలకు ఎవరు రక్షణ కల్పిస్తారని బాధితుడి భార్య ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఉద్యోగుల రక్షణే తమ ధ్యేయంగా పాటుపడే సంస్థ ఎండీ సజ్జనార్ సార్...పట్టించుకోవాలని కోరుతున్నారు. నా భర్తను హాస్పటల్లో వదిలి నేనూ, నా కొడుకు డిపో చుట్టూ తిరుగుతున్నామని, డ్రైవర్లు, కండక్టర్లు అంటే అంత చులకన ఎందుకు అంటూ ప్రశ్నిస్తుంది. ఎండనకా, వాననకా అహర్నిశలు నిరంతరం ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ల పట్ల అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంభించడం చాలా దారుణమని వాపోయారు. ఇప్పటికైనా ఎండీ సజ్జనార్ సార్ కనికరించి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన నీలం మధు

సంగారెడ్డి, సిరి న్యూస్ : ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుంది. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిన్నారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పోలింగ్ కేంద్రాన్ని నీలం మధు పరిశీలించారు. పోలింగ్ తీరును అడిగి తెలుసుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బొల్లారం మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, కార్మిక సంఘం నాయకులు వరప్రసాద్ రెడ్డి, నాయకులు రాజు గౌడ్, నారబోయిన శ్రీనివాస్, సుంకరబోయిన మహేష్, వీర్నల సత్యానారాయణ, శ్రీశైలం,వెంకటేశ్, అశోక్, నారాయణ రెడ్డి, వెంకటేశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





# నంది వాహనంపై ఊరేగిన సంగమేశ్వరుడు





**ఝరాసంగం, ఫిబ్రవరి 27 సిరి న్యూస్:** మొగిలి వనంలో కొలువుదీరి కోరిమొక్కిన భక్తుల కొంగుబంగారంగా విలసిల్లుతున్న శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.గురువారం నవాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారికి రుద్రాభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు.సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను నందివాహనంపై పురవీధుల గుండా ఊరేగించారు.భక్తులు దారి పొడుగునా మంగళ హారతులతో దర్శించుకుని నీరాజనాలు పలికారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రుద్రప్ప పాటిల్,ఈదులపల్లి శేఖర్ పటేల్,కే.మల్లయ్య స్వామి,ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా వన్డే నైట్ క్రికెట్ మ్యాచ్



**గుమ్మడిదల, ఫిబ్రవరి 27 సిరి న్యూస్:** మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం వన్డే నైట్ క్రికెట్ మ్యాచ్ ని నిర్వహిస్తారు. అందులో భాగంగా మహాశివరాత్రి పండుగ రోజు రాత్రి యువకుల కోసం స్థానిక నాయకులు ఆర్గనైజర్ కరుణాకర్ గౌడ్, రాకేష్ ముదిరాజ్, రవికుమార్, ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో వన్డే నైట్ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా జరిగింది. ఇందులో కేవలం నాలుగు ఓవర్లు మాత్రమే ఉంటాయి. స్కోర్ విషయానికి వస్తే ఫోర్, సిక్స్ లు మాత్రమే ఉంటాయి. మొత్తం 32 టీంలు వివిధ ప్రాంతాల నుంచి రావడం జరిగింది ఇందులో ఫస్ట్ ప్రైజ్ మధు అండ్ టీంకు ,సెకండ్ ప్రైజ్ రాకేష్ అండ్ టీం గుమ్మడిదల గెలుపొందారు. వీరికి క్యాష్ ప్రైజ్ మరియు బహుమతులను ఆర్గనైజర్లు అందజేయడం జరిగింది.

# మనోహరాబాద్‌లో 91.57 శాతం పోలింగ్

**మనోహరాబాద్, ఫిబ్రవరి 27 సిరి న్యూస్:** మనోహరాబాద్‌లో గురువారం జరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎన్నికల్లో 91.57 శాతం పోలింగ్ జరిగినట్లు తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. మండలంలో 356 మంది పట్టభద్రులు, 33 మంది ఉపాధ్యాయులకు గాను మొత్తం 39 మంది ఓటర్లు ఉండగా ఇందులో 326 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందిఫోటో. మనోహరాబాద్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన తూప్రాన్ ఆర్డీవో.



# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఓటింగ్



**చిలిపిచేడ్, ఫిబ్రవరి 27 సిరి న్యూస్ :** మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఈ ఓటింగ్ ప్రక్రియను మండల తహసిల్దార్ పర్యవేక్షించారు. మండలంలో మొత్తం గ్రాడ్యుయేట్ ఓటర్లు 301 మంది ఉండగా 260 మంది ఓటింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా మండలంలో ఉపాధ్యాయ ఓటర్లు 11 మంది ఉండగా, 100% పోలింగ్ నమోదైంది. మొత్తం పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా శాంతియుతంగా నిర్వహించడం జరిగిందని అధికారులు వెల్లడించారు. ఎన్నికల సమయం ముగిసేసరికి మొత్తం 86.67% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సిబ్బంది తెలిపారు.

# పాముకాటుకు గురై బాలుడు మృతి

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్):** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో పాముకాటుతో బాలుడు మృతి చెందాడు. కొత్తపల్లి గ్రామానికి చెందిన కురుమ విట్టల్ కొడుకు కుర్మా హనుమంతు (15) గురువారం ఉదయం తమ వ్యవసాయ క్షేత్రానికి నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో రోడ్డుపై గడ్డిలో ఉన్న పామును చూడకుండా నాగుపాము పై అడుగు వేయడంతో పాము కాటు వేసిందన్నారు. దీంతో అదే గ్రామంలోసుమారు రెండుగంటల పాటు నాటువైద్యం చేసిన నాటు వైద్యులు పరిస్థితి విసరించడంతోనారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స అందజేస్తున్న సమయంలో హనుమంతు మృతి చెందడం జరిగింది.దీంతోకుటుంబసభ్యులుకన్నీరుమున్నీరుఅయ్యారు.



# గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యం

**కొల్చారం ఫిబ్రవరి 27 సిరి న్యూస్:** కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి ఏడుపాయలకు వెళ్లే మొదటి వంతెన వద్ద సమీపంలో ఒక గుర్తు తెలియని యువకుని మృతదేహం లభ్యమైనట్లు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు. మృతుని వయసు అందాజ 35 నుండి 40 ఉండవచ్చు అని అన్నారు. ఒంటిపై బూడిద రంగు షర్టు,బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నారని పోతం శెట్టిపల్లి కార్యదర్శి అరుంధతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# రాబిన్ సన్‌కు ఘన నివాళులు



**మెదక్ టౌన్, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్) :**మెదక్ సిఎస్ఐ చర్చ్ రిటైర్డ్ గురువు రాబిన్ సన్ బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం నాయకులు ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి గురువారం రోజు మెదక్ పట్టణంలోని దయారవీధిలో రాబిన్సన్ నివాసానికి చేరు కొని పార్థివదేహానికి పూల మాలలు వేసి నివా ళుల ర్పించారు. కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట రాష్ట్ర నాయకులు యం.దేవేందర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, లావణ్య రెడ్డి వంజరి. జయరాజు, ఆర్కే శ్రీనివాస్, చంద్రశేఖర్ గౌడ్, నాయకులు బండ. నరేందర్,కిరణ్ తదితరులు ఉన్నారు.

# పెంపుడు కుక్కపై చిరుత దాడి

- **చిరుతపులి సంచరిస్తున్న ప్రదేశాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు**



**రామాయంపేట, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్):**రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వాయికుంట ప్రాంతంలో గోల్పర్తి గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ పొలాల వద్ద గత మూడు రోజుల క్రితం ఒక లేగ దూడను చిరుతపులి దాడి చేసి చంపి తిని వేసింది.అలాగే బుధవారం అర్ధరాత్రి వ్యవసాయ పొలం వద్ద కాపలాగా ఉన్న కుక్కను చిరుతపులి దాడి చేసి చంపి తినివేసిందని రైతులు తెలిపారు.ఈ విషయమై స్పందించిన రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి విద్యాసాగర్ గురువారం నాడు ఫారెస్ట్ సిబ్బందిచే సర్వాయికుంట ప్రాంతంలో రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి చిరుతపులి కుక్కను చంపి తినివేసిన ప్రదేశాన్ని ఫారెస్ట్ అధికారులు పరిశీలించారు.అనంతరం ఫారెస్ట్ రేంజ్ అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ రైతులు సర్వాయికుంట ప్రాంతంలో లేగ దూడలను రాత్రి వేళలో కట్టేయకూడదని,రాత్రివేళలో రైతులు అక్కడికి ఎవరు వెళ్ళకూడదని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చిరుతపులి ఆనవాళ్లు గుర్తిస్తు న్నామని త్వరలోనే చిరుత పులిని బంధిస్తామని తెలియపరచారు.

## శివాలయం వద్ద అన్నదానం



**చేగుంట, ఫిబ్రవరి 27 సిరి న్యూస్:** మెదక్ జిల్లా చేగుంట మండలంలో ఉన్న చందాయిపేట్, రాంపూర్, చిన్న శివనూర్, బోనాల, ఉల్లితిమహీపల్లి గ్రామాలలో ఉన్న శివాలయం దగ్గర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమం లోరాంపూర్ మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్,చందాయి పేట్, మాజీ ఎంపీటీసీ పబ్బ శ్రీనివాస్, నగేష్ గుప్తా, యాదగిరి, బుడ్డ ప్రదీప్, సత్యనారాయణ, దాత్రిక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ జాతర

### ప్రత్యేక పూజలు చేసిన ఆవుల రాజిరెడ్డి



**శివంపేట్, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్ ):** శివంపేట్ మండలం చెంది గ్రామంలో శ్రీ ఎల్లమ్మ బోనాల జాతరలో పాల్గొని టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమం లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , శివంపేట్ మండలం పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, ఎల్లమ్మ తల్లి దర్శించుకో వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ,కరుణాకర్ రెడ్డి, వారాల గణేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదు

### ▪ ఎంఎల్సీ పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన రఘువీరారెడ్డి



**వెల్దుర్తి , ఫిబ్రవరి 27 ( సిరి న్యూస్) :** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల స్థానంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి గురువారం జరిగిన పోలింగ్ లో భారీ ఎత్తున ఓటర్లు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన పోలింగ్ ప్రక్రియలో ఉదయం కొంత మందకొడిగా కొనసాగినప్పటికీ, మధ్యాహ్నం తర్వాత పోలింగ్ ఉపందుకొన్నది. పోలీస్ లు నిరంతరం గస్తీ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో పోలీసులు ఆయా రాజకీయ పార్టీ నేతలు, కార్యకర్తలను పోలింగ్ కేంద్రం పరిసరాల్లోకి రాకుండా గట్టి చర్యలు చేపట్టారు. 439 పోలింగ్ స్టేషన్ లో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి 341 మంది ఓటర్లు ఉండగా 285 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 83.58 శాతం ఓట్లు నమోదైనట్లు తెలిపారు. ఇందులో పురుషులు 216, మహిళలు 69 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. అలాగే పోలింగ్ స్టేషన్ నెంబర్ 232 లో పోలింగ్ కేంద్రం టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో 20 మందికి గాను 19 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 14, మహిళలు 5 మంది 95 శాతం తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు వెల్లడించారు.

**పరిశీలించిన రఘువీరారెడ్డి**

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల పోలింగ్ ప్రక్రియను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి పరిశీలించారు. గురువారం మెదక్ జిల్లా వెల్దుర్తి మాసాయిపేట్ మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ బలప రిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి కి ,అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థి అయిన మల్కా కొమురయ్యకు ఓటు వేసి గెలిపించాలని సూచించారు. ఈకా ర్యక్రమంలో వెల్దుర్తి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పడగదాసు, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, భుచేష్ యాదవ్, మండల ఇన్చార్జులు కర్ర వెంకటేశం శేఖర్ గౌడ్ బాలకిషన్, మాజీ అధ్యక్షులు చెంది నర్సింలు, ఉపాధ్యక్షులు కిచ్చు గారి శ్రీనివాస్, బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షుడు నవీన్ పటేల్, విక్రమ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పెద్దపట్నం వేడుకలు



**కొమురవెల్లి, ఫిబ్రవరి 27 సిరి న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున క్షేత్రంలో పెద్ద పట్నం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తోట బావి వేదికయింది. బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన పెద్ద పట్నం వేడుకలు బుధవారం రాత్రి ప్రారంభమై తెల్లవారుజాము వరకు కొనసాగాయి. ఆలయ అర్చకులు లింగోద్భావ కాలంలో గర్భగుడిలో ఉన్నస్వామికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించిన తర్వాత పూజారులు పెద్దపట్నం వేడుకలను ప్రారం భించారు. అర్థ రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఒగ్గు పూజారులు పసుపు, కుంకుమ, తెల్ల పిండి, పచ్చ, గులాలతో పంచవర్ణాలను వినియోగించి, 41 వరసలతో, 100 మంది ఒగ్గు పూజారులు శ్రమించి పట్నాన్ని రచించారు. అనంతరం ఆలయ అర్చకులు గర్భగుడిలోని స్వామివారి ఉత్సవ విగ్రహాల ను మేళ తాళాల మధ్య ఊరేగింపుగా వద్దకు తీసుకువచ్చారు. తర్వాత పెద్దపట్నం పై విగ్రహాలను పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఉత్సవ విగ్రహాలతో అర్చకులు దాటారు. అనంతరం భక్తులు, శివసత్తులు సిగాలు ఊగుతూ, మల్లన్న స్మరణ చేసు కుంటూ పట్నం దాటి తన్మయత్వం పొందా రు. పట్నం దాటిన భక్తులు నేరుగా గర్భగు డిలో ఉన్న మల్లికార్జున స్వామిని దర్శించు కున్నారు. స్వల్ప లాఠీ చార్జ్ పెద్దపట్నం జరుగుతున్న తోటబావి ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. గ్రౌండ్ అంతా భక్తజనసంద్రంగా మారింది. పట్నం వేసేదాకా భక్తులు ఓపిగ్గా ఉంటూ, ఒగ్గు కళాకారులు చెబుతున్న మల్లన్న కథను విన్నారు. పట్నం వెయ్యడం పూర్తికావడంతో రెండు వైపులా ఉన్న భక్తులు ఒక్కసారిగా భారీకెడ్లను ఎక్కడా నికి ప్రయత్నించగా అక్కడే ఉన్న పోలీసులు వారిని అదుపు చేయడానికి స్వల్ప లాఠీచార్జ్ చేశారు. అనంతరం పరిస్థితి అదుపులోకి వచ్చింది. కార్యక్రమంలో ఈవో ఏ రామాం జనేయులు, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ పాలకమండలి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్, అంజిరెడ్డి, అల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా బోనాల ఊరేగింపు





**మనోహరాబాద్, ఫిబ్రవరి 27 సిరి న్యూస్:** మహాశివరాత్రి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చెట్ల గౌరారం గ్రామంలో అంగరంగ వైభవంగా మహిళలు ఇంటింటికి బోనాలు ఊరేగింపు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా గ్రామ శివారులో ఉన్న చిల్మనాయ గుట్టలో గత రెండు రోజుల నుండి జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం అశేష భక్తులు గుట్ట వద్దకు చేరుకొని ఉపవాస దీక్షలు ఉన్న భక్తులు చల్మనాయ స్వామికి పూజలు నిర్వహించి ఉపవాస దీక్ష వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఉమ్మడి మండల సొసైటీ అధ్యక్షుడు మెట్టు బాలకృష్ణారెడ్డి, జాతర ఉత్సవ కమిటీ నిర్వాహకులు శ్రీహరి గౌడ్, నరేన్ రెడ్డి, బక్క రమేష్‌తో పాటు పలువురు వ్యక్తులు వచ్చిన భక్తులకు దగ్గరుండి అన్న ప్రసాదాలను అందించారు. ఇంటింటికి మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించి స్వామివారికి సమర్పించారు.

# బసవేశ్వరునికి ప్రత్యేక పూజలు

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్):** పట్టణంలోని మర్వాడీ గల్లిలో పురాతన శ్రీ మహాత్మ బసవేశ్వర మందిరంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగీత జితేంద్రనాథ్ షెట్కార్, మాజీ జెడ్.పి.టీసి. దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆలయ పూజారి మడపతి సంతోష్‌వారిని శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకంత్ పాటిల్, మనూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్‌పాటిల్, మాజీ వార్డు మెంబర్ దిగ్వాల్ మనోహర్, కల్యాణి అశోక్, ఆలయ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.



# కేతకిని దర్శించుకున్న కర్ణాటక ఎస్పీ



ఝరాసంగం ఫిబ్రవరి 27 సిరి న్యూస్: మహాశివరాత్రిని పురస్కరించుకొని గురువారం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయానికి కర్ణాటక గుల్బర్గా కలబురగి ఎస్పీ అడ్డూరు శ్రీనివాసులు దర్శించుకున్నారు. ముందుగా ఎస్పీకి ఆలయ రాజగోపురం ముందు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పాదాచారణ చేసి గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్పీకి ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప శాలువతో సన్మానించారు. ఆయన వెంట ఎస్ఐ టి నరేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జోగినాథ స్వామి గుట్ట గిరి ప్రదక్షిణ ప్రారంభం



**అందోల్, ఫిబ్రవరి 27 సిరి న్యూస్ :** జోగినాథ స్వామి గుట్ట గిరి ప్రదక్షిణ ప్రారంభం జరిగింది. గురువారం వేద పండితులు నిర్ణయించిన కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3-51 గంటలకు ప్రారంభమైన గిరి ప్రదక్షిణ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మడుపతి భద్రప్ప, రమణ శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు డి.శివశంకర్ గోమాతకు పూజ కార్యక్రమం నిర్వహించి ప్రదిక్షణ ప్రారంభించడం జరిగింది. వేలాదిగా వచ్చిన భక్తులు మూడు సార్లు ప్రదిక్షణ చేసి జోగినాథ స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పట్లూరి శివశేఖర్, సురేందర్ గౌడ్, రంగ సురేష్, చింతల సురేష్, రామగౌడ్, చాపల వెంకటేశం, బేలూరు రవీందర్, బస్వా శివకుమార్ ప్రేమ్ కుమార్, నవీన్ గౌడ్, డాకురి శ్రీనివాస్, తుపాకుల సునిల్ కుమార్, పురం లక్ష్మణ్, వెల్దింగ్ మాణయ్య అల్లే యాదగిరి, తిమ్మిగారీ పండరి, పీట్ల లక్ష్మణ్, అల్లే శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, పి. దుర్గేశ్ జోగినాథ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ క్రిష్ణ గోశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సంగీత విభావరి



**ఝరాసంగం, ఫిబ్రవరి 27 సిరి న్యూస్:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలకు మన రాష్ట్రంతో పాటు కర్ణాటక మహారాష్ట్రలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు జాగరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో మేదపల్లి గ్రామానికి చెందిన తీన్మార్ నర్సింలు ఆధ్వర్యంలో సంగీత గాయకులతో సంగీత విభావరి కార్యక్రమన్ని ఏర్పాటు చేశారు. ఆయనకు ఆలయ అధికారులు, మేదపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్‌లు పూలమాల, శాలులతో సన్మానించారు.

# మల్లన్న జాతరలో పాల్గొన్న కార్పొరేటర్



**జిన్నారం, ఫిబ్రవరి 27 సిరి న్యూస్ :** జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో మల్లన్న జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో మొదటి రోజు మల్లన్న కళ్యాణాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఉద్యమ నాయకులు వెంకటేశం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఉత్సవాల్లో గొలుసు కట్టు, బోనాల కార్యక్రమాలను మరో రెండు రోజులపాటు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగించిన పోలీసులు



**చిలిపిచేడ్ ఫిబ్రవరి 27 సిరి న్యూస్ :** చిలిపిచేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండపోతుగల్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల శ్రీకాంత్ కు సంబంధించిన సెల్ ఫోన్ పోయిందని గత కొన్ని రోజుల క్రితం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ విషయంపై దృష్టి సారించిన పోలీసులు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని గురువారం బాధితునికి అప్పగించారమని ఎస్ఐ నర్సింలు తెలిపారు. పోయిందని ఫిర్యాదు చేసిన తన సెల్ ఫోన్‌ను తిరిగి తనకు అప్పజెప్పినందుకు పోలీసులకు బాధితుడు ధన్యవాదాలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నర్సింలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**శివంపేట్, ఫిబ్రవరి 27 ( సిరి న్యూస్ ):** శివంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీతలక్ష్మారెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారితోపాటు మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల బిఆర్ఎస్ నాయకులు, పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న గడ్డం శ్రీనివాస్



**మెదక్ టౌన్, ఫిబ్రవరి 27(సిరి న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో గురువారం మెదక్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకొని, 100% పోలింగ్ మెదక్ జిల్లాలో నమోదు చేయాలని పట్టభద్రులను కోరారు.

## ఝరాసంగం మండలంలో..

**ఝరాసంగం, ఫిబ్రవరి 27 సిరి న్యూస్ :** మండల కేంద్రమైన ఝరాసంగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం గురువారం రెండు పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పట్టభద్రులు 68.94 శాతం నమోదు కాగా 96.15 శాతం టీచర్లు ఓటింగ్ నమోదైంది. కానీ పట్టభద్రురాలైన వికలాంగురాలుకు వీల్‌చైర్ ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు పడటంతో ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి వచ్చింది. అధికారుల పనితీరుపై వికలాంగురాలు అసహనం వ్యక్తం చేసింది. పోలింగ్ కేంద్రం వద్ద ఎస్ఐ టి.నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కొడిపల్లిలో ప్రశాంతంగా..

**కౌడిపల్లి, ఫిబ్రవరి 27 (సిరి న్యూస్):** మండల కేంద్రమైన కౌడిపల్లి లో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు 489 ఉండగా 401 ఓటర్లు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ లో 82% పోలింగ్ జరిగింది అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్లో ఎనిమిది మంది ఓటర్లు ఉండగా 8 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు 100% పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాన్ని డిఎస్పి వెంకట్ రెడ్డి సందర్శించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ఆదినారాయణ పర్యవేక్షణలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.పోలింగ్ కేంద్రాలను బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ప్రముఖులు రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి ఉపాధ్యక్షుడు రఘు తదితరులు పరిశీలించారు.



# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు





**రామాయంపేట ఫిబ్రవరి 27 (సిరి న్యూస్):** రామాయంపేట మండల కేంద్రం లో పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక లు గురువారం నాడు ఉదయం 8 గంటల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం 4 గంటల వరకు ప్రశాంతంగా జరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.ఈ పోలింగ్ స్టేషన్లను మెదక్ ఆర్డీఓ రమాదేవి, మండల తహసీల్దార్ రజనీకు మారి ఆకస్మికంగా సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రామాయంపేట ఎస్సై బాలరాజ్ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసులు భారీ బం దోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ ఎన్నికల్లో పట్టభద్రులు 950 ఉపా ధ్యాయులు 81 మంది ఓటర్ల నమోదైన వివరాలను సాయంత్రం మండల తహసి ల్దార్ రజనీకుమారి వెల్లడించారు. రామాయంపేట మండల వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికలో పట్టభద్రుల ఓట్లు 950 ఉండగా అందులో పోల్ అయిన ఓట్లు 671, అందులో పురుషులు 467 స్త్రీలు 204 ఓట్ల శాతం 70.63 నమోదయిందని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుల ఓట్లు 81 ఉండ గా అందులో పోల్ అయిన ఓట్లు 78 అందు లో పురుషులు 62 స్త్రీలు16 ఓట్ల శాతం 96.29 నమోదయిందని పేర్కొన్నారు. మొత్తం మీద రామాయంపేట మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినట్లు మండల తహసిల్దార్ రజనీకుమారి విలేకరులకు తెలియపరచారు.

## జిన్నారం మండలంలో...



**జిన్నారం, ఫిబ్రవరి 27 సిరి న్యూస్ :** జిన్నారం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంగా ఉదయం 7 గంటల నుంచి 4 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లకు సంబంధించి మొత్తం 529 ఉండగా 460 ఓట్లు పోలయ్యాయి. ఇందులో మహిళలు 150 కాగా, పురుషులు 310 మంది ఓటింగ్ లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. దాదాపు 87 శాతం పోలింగ్ నమోదయింది. టీచర్ పోలింగ్ లో 13 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొని 100 శాతం ఓటింగ్లో పాల్గొన్నారు. పోలింగ్ జరుగుతున్న తీరును తహసిల్దార్ బిక్షపతి ఎస్సై నాగలక్ష్మి స్వయంగా పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## హత్నూర మండలంలో...

**హత్నూర, ఫిబ్రవరి 27 సిరి న్యూస్:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు స్వచ్ఛం దంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమీల సత్పతి అధికారి మాట్లాడుతూ మండలంలో మొత్తం 687 ఓటర్లు ఉండగా అందులో 615 పట్టభద్రు లు ఓట్లు ఉండగా 483 పోలయ్యాయి. ఉపాధ్యాయులు 65 ఓట్లు ఉండగా 52 పోలయ్యాయి. పట్టభద్రుల ఓట్లు 80 శాతం , ఉపాధ్యాయుల ఓట్లు 78 శాతం పోల య్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రమీల సత్పతి తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా హత్నూర ఎస్సై సుభాష్ ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా బందోబస్తు నిర్వ హించారు.

# ఆశించిన స్థాయిలో ఓటింగ్ నమోదు

- జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



**చౌటకూర్, ఫిబ్రవరి 27 సిరి న్యూస్:** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక లు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన చౌటకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలు ను వల్లూరి క్రాంతి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యం చేయడంతో ఆశించిన స్థాయిలో ఓటింగ్ శాతం నమోదయింది అన్నారు. పుల్కల్ మండలంలో 365 మంది పట్టబద్రులు 293 మంది ఉపాధ్యాయులాల కు 26 మందికి 25 తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు కాగా చౌటకూర్ మండలంలో 273 మంది పట్టబద్రులకు 219 ఓటు హక్కును వినియో గించు కున్నారు. ఉపాధ్యాయులు 18 మంది గాను 15 ఓటు హక్కు వినియో గించుకున్నారు. చౌటకూర్ పోలింగ్ కేం ద్రాన్ని జిల్లా అదన పు ఎస్పీ సంజీవరావు, అందోల్ జోగిపేట్ ఆర్డిఓ పాండు, పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ తదితరులు సంద ర్శించారు.